ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మనోజ్ రెడ్డి సంబంధిత అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అందిన వివిధ ఫిర్యాదులను కమిషనర్ ప్రత్యక్షంగా స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధించిన శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా సంబంధిత అధికారులకు తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఏ విభాగానికి సంబంధించిన సమస్యలు అయిన ఆలస్యం కాకుండా తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్, ఎస్ఈ చెన్నకేశవ రెడ్డి, డెప్యూటీ కమిషనర్ రాంబాబు, సిటీ ప్లానర్ శైలజ, సిబ్బంది పాల్గొన్నారు.

మునక ప్రాంత రైతులను ఆదుకోవాలి

- వెంటనే నష్టపరిహారం చెల్లించాలి
- కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టిన నిర్వాసితులు

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలియజేస్తున్న నిర్వాసితులు, రైతు, వ్య.కా.స సంఘాల నాయకులు

ప్రజాశక్తి- కడప అర్బన్

పోరుమామిళ్ల చెరువు నీటి కారణంగా ముంపునకు గురవుతున్న 10 గ్రామాలకు సంబంధించిన 1200 ఎకరాల పంట పొలాలను కృష్ణా జలాల ముంపు నుంచి కాపాడాలని, అలా సాధ్యం కాని పక్షంలో 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయమైన పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ల చెరువు కింద టెకూరుపేట, తిరంగలాపురం, సూరుసిద్దిపల్లె, దాసరి పల్లె తిమ్మారెడ్డిపల్లె, కవల కుంట్ల, తోకలపల్లె, ఎర్రసాలా, కొర్రపాటి పల్లె గ్రామాలకు సంబంధించిన సుమారు 1200 ఎకరాల వ్యవసాయ పంట భూములు బ్రహ్మ సాగర్ జలాశయం నుంచి వచ్చిన నీటితో అక్టోబర్ చివరలో మునిగిపోయాయని తెలిపారు. ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి వేల రూపాయలు ఖర్చు పెట్టి రైతులు సాగుచేసిన వరి, మొక్కజొన్న, సొద్ద, చిక్కుడు, కాకర, బీర వంటి కూరగాయల పంటలు పూర్తిగా మునిగిపోయాయని చెప్పారు. ఒక్కొక్క రైతు ఎకరానికి సగటున రూ.30 వేల నుంచి రూ. 40 వేలు ఈ పంటలపై పెట్టుబడిగా పెట్టారని పేర్కొన్నారు. ఒక రూపాయి కూడా రైతుకు చేతికి రాలేదని తెలిపారు. బద్వేల్ చెరువు దిగువన ఉన్న ఇతర చెరువులకు నీళ్లు ఇచ్చేందుకు తెలుగుగంగ అధికారులు పోరుమామిళ్ల చెరువును సామర్థ్యానికి మించి నీరు నిల్వ చేయడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సంవత్సరం బ్రహ్మ సాగర్ రిజర్వాయర్‌లో పూర్తిస్థాయిలో నీటిని విలువ చేశామని, తెలుగు గంగ అధికారులు ప్రకటించారని పేర్కొన్నారు. ఆ మేరకు సాగు విస్తీర్ణం పెరిగిందని, బ్రహ్మసాగర్ రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలోని రైతులకు వేల ఎకరాలకు అదనంగా సాగునీరు అందిస్తున్నామని ప్రకటించారని తెలిపారు. నిర్ధారించిన ఆయకట్టు రైతులకు సాగునీరు అందించడం అభినందనీయమని చెప్పారు. అయితే సామర్థ్యానికి మించి పోరుమామిళ్ల చెరువులో నీళ్లు నిలువ చేయడం వల్ల 1200 ఎకరాల భూములు నీట మునిగిపోయి వందలాది మంది చిన్న, సన్నకారు రైతులు పంటలన్నీ కోల్పోయారని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో అంచనా వేయడంలో కూడా చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిపారు. గ్రామానికి 5,6 మంది రైతులకు మాత్రమే నష్టపోయారని జాబితా రూపొందించడం సరైనది కాదని చెప్పారు. చెరువు కింద నష్టపోతున్న రైతులకు న్యాయమైన నష్టపరిహారం కోసం రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర ఉన్నత అధికారులకు నీటిపారుదల శాఖ మంత్రి వినపత్రం ఇచ్చినా కూడా న్యాయం చేయలేదని పేర్కొన్నారు. రైతులకు న్యాయం చేయకపోతే రానున్న కాలంలో దశలవారీగా పోరాటాలకు శ్రీకారం చూడదామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో పోరుమామిళ్ల పెద్ద చెరువు నిర్వాసితుల పోరాట కమిటీ కన్వీనర్ రాజారెడ్డి, భైరవ ప్రసాద్, నాయకులు తిరుమల కొండ రెడ్డి, ఓబుల్ రెడ్డి, సుబ్బరాయుడు, గురివి రెడ్డి, అబ్బిరెడ్డి, దశరథ రామిరెడ్డి, గురవయ్య, వీరభద్రుడు పాల్గొన్నారు.

సమగ్రంగా పైలెట్ ప్రాజెక్టు సర్వే : కలెక్టర్

అధికారులనుద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి - కడప

'సాంకేతిక మద్దతు ద్వారా పోషకాహారం-వ్యవసాయ కన్వర్జెన్స్‌ను ప్రారంభించడం' అనే పైలెట్ ప్రాజెక్టు కార్యక్రమ సర్వే జిల్లాలో సమగ్రంగా సాగుతోందని కలెక్టర్ డాక్టర్ శ్రీదర్ చెరుకూరి పేర్కొన్నారు. జిల్లాలో అమలవుతున్న ఇఎన్ఎసిటిఎస్ పైలెట్ ప్రాజెక్ట్ సర్వే కార్యక్రమంపై ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రాజెక్ట్ అసోసియేట్ స్మృతితో పాటు సంబంధిత జిల్లా అధికారులతో సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐఎస్‌బి , బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ ద్వారా సమకూర్చే నిధులతో సాంకేతిక మద్దతు ద్వారా పోషకాలు అధికంగా ఉండే ఆహార పదార్థాల ఎన్‌డిఎఫ్‌లు లభ్యత, అందుబాటు, పౌష్టిక సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఇఎన్ఎసిటిఎస్ అనే పైలెట్ ప్రాజెక్టు జిల్లాలో సమగ్రంగా అమలు అమలు అవుతోందన్నారు. పౌష్టికాహారం వినియోగించుకోకపోవడం వల్ల గ్రామీణ స్థాయి పిల్లల్లో పౌష్టికాహార లోపం కారణంగా ఆరోగ్య, అడపిల్లల్లో అనీమియా వంటి సమస్యలు ఎదురవుతున్నాయని ఐఎస్‌బి సర్వే ద్వారా వెల్లడయినట్లు తెలిసిందన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలోను, గర్భిణులు, బాలింతలకు అవసరమైన సంపూర్ణ పోషణకు అవసరమైన పోషక విలువలతో కూడిన ఆహార పంటల ఉత్పత్తిని పెంపొందించే దిశగా జిల్లాలో ఆయా శాఖలతో సమీక్షించి క్షేత్రస్థాయిలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు, నగన్వాడీ కార్యకర్తలు తదితరులు ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం అవుతున్నారన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ రాజ్యలక్ష్మి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఒ మహేశ్వర కుమార్, సిఎన్ఎఫ్ డిపిఎం ప్రవీణ్ కుమార్, ఐసిడిఎస్ పీడి రమాదేవి, ఉద్యాన శాఖ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్లస్టర్లుగా విభజించడం తగదు

ఒక్కరోజు దీక్షలో సిఆర్ఎంటి ఉపాధ్యాయులు
పలు ఉపాధ్యాయ సంఘాల సంఘీభావం

సిఆర్ఎంటి ఆందోళనకు సంఘీభావం ఉపాధ్యాయ సంఘాల నాయకులు

ప్రజాశక్తి- కడప అర్బన్

క్లస్టర్ విధానాన్ని బలోపేతం పేరుతో ఎ,బి క్లస్టర్లు విభజించి బదిలీలు కొనసాగించడం సరైందని కాదని జిల్లా సమగ్ర శిక్షణలోని సిఆర్ఎంటి టీచర్స్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జిల్లా సమగ్ర శిక్ష లోని సిఆర్ఎం టీచర్స్ ఒక్కరోజు దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఆత్మగౌరవ దీక్షకు యుటిఎఫ్, ఎస్‌టియు, పిఆర్‌టియు, ఎన్‌టిఎ, వైఎస్ఆర్‌టిఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు సంఘీభావం తెలిపాయి. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ మాట్లాడుతూ 14 ఏళ్లగా స్కూల్ అసిస్టెంట్ అర్హతలు ఉన్న కనీసం ఎంటిఎస్ అమలు చేయడం లేదని పేర్కొన్నారు. కొత్తగా క్లస్టర్ విధానాన్ని బలోపేతం పేరుతో ఎ,బి క్లస్టర్లుగా విభజించి, బదిలీలు కొనసాగించే విధానాలను రాష్ట్ర విద్యాశాఖ అమలు చేయడం శోచనీయమన్నారు. విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో వారదులుగా పనిచేస్తూ, వెట్టి చాకిరీతనం ప్రభుత్వాలు చేయించడం దారుణమని తెలిపారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించుటకు యుటిఎఫ్ ఎల్లవేళలా తోడు ఉంటుందని చెప్పారు. ఎస్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఇలియాస్ బాషా మాట్లాడుతూ డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపికైన విద్యాశాఖకు ఉపాధ్యాయుల్లాగా, నాన్ టీచింగ్ సిబ్బందిగా వ్యవహరిస్తూ, ఆన్‌లైన్ వర్కులను సమగ్ర శిక్ష విద్యాశాఖ చేసే ప్రతి కార్యక్రమంలో వీరి అవసరం ఉంటుందని పేర్కొన్నారు. న్యాయమైన డిమాండ్లకు ఎస్‌టి యు మద్దతుగా ఉంటుందని పేర్కొన్నారు. ఎన్‌టిఎ జిల్లా అధ్యక్షులు ఎ.బి.కె. రాజు మాట్లాడుతూ విద్యాశాఖ మూల స్తంభాలైనప్పటికీ గత కొన్ని సంవత్సరాల నుంచి జీతాలు పెరగక పెరుగుతున్న ఆర్థికపరమైన సమస్యలను అధిగమించేందుకు వారి న్యాయపరమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని న్యాయం చేస్తామని తెలిపారు. పిఆర్‌టియు రాష్ట్ర సిపిఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇన్ సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ క్వాలిఫై కావాలని నిబంధన తీసుకువచ్చిందని చెప్పారు. సిఆర్ఎం టీచర్లు మాట్లాడుతూ క్లస్టర్ లెవెల్లో 13 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న వ్యవస్థను ఏ,బి అని రెండు రకాల క్లస్టర్లుగా విభజించి మానసిక శోభకు గురి చేయడమే కాకుండా, ఎంటిఎస్, ఇఎస్ఐ పిఎఫ్ అమలు చేయమని, డిఎస్‌సిలో వెయిటేజ్ ఇవ్వమని, క్లస్టర్ రీ ఆర్గనైజేషన్ చేసి ప్రతి ఒక్కరికి క్లస్టర్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి సిఆర్ఎంటి లు పగిడి మధు, ఆదిమూలం శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆంధ్ర, ఉత్తరాఖండ్ మ్యాచ్ ప్రారంభం

ప్రజాశక్తి-కడప

సాధన చేస్తున్న క్రీడాకారులు

కడపలోని వై.ఎస్. రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో ఈనెల 16 నుంచి 19 వరకు ఆంధ్ర- ఉత్తరాఖండ్ జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభం కానుంది. కూచ్ బెహర్ ట్రోఫీ 2025 - 26 మెన్స్ అండర్ -19 ఎలైట్ గ్రూప్- సి విభాగంలో నిర్వహించే చివరి రౌండ్ మ్యాచ్ ఇది. మ్యాచ్‌కు సంబంధించి మైదానాన్ని, పిచ్‌ను క్యూరేటర్ బాలరాజు తన సిబ్బందితో సిద్ధం చేశారు. మ్యాచ్ సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లను, మ్యాచ్ అఫీషియల్స్‌కు, క్రీడా కారులకు భోజన, వసతి సదుపాయాలను జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. భరత్ రెడ్డి, కార్యదర్శి ఏ. రెడ్డి ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు సిద్ధం చేశారు. **కడపకు చేరుకున్న ఇరుజట్లు..** నాలుగు రోజులపాటు నిర్వహించే టెస్ట్ మ్యాచ్‌లో పాల్గొనే ఆంధ్ర, ఉత్తరాఖండ్ జట్ల క్రీడాకారులు ఆదివారం కడపకు చేరుకున్నారు. గెలుపు కోసం ఇరుజట్ల క్రీడాకారులు వైయస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలోని క్రికెట్ నెట్స్‌లో ముమ్మర సాధన చేశారు. గెలుపు తప్పక తమదేనంటూ ఇరుజట్ల కెప్టెన్లు తమ ధీమాను వ్యక్తం చేశారు. ఆంధ్ర- ఉత్తరాఖండ్ జట్ల మధ్య జరిగే రాష్ట్ర మ్యాచ్‌కు పిచ్‌ను బ్యాటింగ్, బౌలింగ్‌కు అణువుగా సిద్ధం చేసినట్లు పిచ్ క్యూరేటర్ బాలరాజు తెలిపారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అవుట్ ఫీల్డ్, పిచ్ రెండు కూడా ఆటకు అనువుగా సిద్ధం చేశామన్నారు.

10వ రోజుకు చేరుకున్న దీక్షలు

ప్రజాశక్తి- ఒంటిమిట్ట

నినాదాలు చేస్తున్న దీక్షాపరులు

ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలని, రాయచోటి కేంద్రంగా ఉన్న అన్నమయ్య జిల్లాలో కలపవద్దని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం పదో రోజుకు చేరుకున్నాయి. ప్రజల ఆకాంక్షలు, భౌగోళిక అనుసంధానం, పరిపాలనా సౌలభ్యాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకోవాలన్న ఉద్దేశంతో ఈ దీక్షలు శాంతియుతంగా కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. రిలే నిరాహార దీక్షలో మీనిగ వెంకటరమణ, పందేటి సురేష్ రాజు, నంది మండలం శంకరరాజు, కే. ప్రసాద్, రాజా, సిద్దయ్య, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, చౌడయ్య, చంద్రపాల్, పెద్ద వెంకటయ్య, చెన్నయ్య లు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. కార్యక్రమంలో బొబ్బిలి రాయుడు, రామదాసు, గంగిరెడ్డి, ఎస్.వి. రమణ, తుమ్మలకుంట్ల ఈశ్వరయ్య, శివారెడ్డి, కట్టా సుబ్బరాయుడు, గజ్జల శ్రీను, మౌలాలి,వీరాంజనేయరెడ్డి, శరత్ రెడ్డి ,లక్ష్మిరెడ్డి, సాలాబాద్ లక్ష్మిరెడ్డి వెంకటేశు , ఐవారయ్య, శీను, మధు పాల్గొన్నారు.

రైతులకు పట్టాలివ్వాలి

ప్రజాశక్తి - కలసపాడు : ఎప్పటి నుంచో సాగు చేసుకుంటున్న రైతుల భూములకు తహశీల్దార్ నోటీసులు ఇవ్వడం సరికాదని, వెంటనే వారికి పట్టాలు ఇప్పించాలని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌కు తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షులు, కలసపాడు మండలం చెందిన పామూరి బాలి రెడ్డి, కలసపాడు టిడిపి యువ నాయకుడు చంద్రగిరి ప్రహల్లాదరెడ్డి విన్నవించారు. సోమవారం వారు ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రైతులతో కలిసి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలోని రాజుపాలెం, మల్లువారిపల్లె రైతులు 50 ఏళ్ల నుంచి సాగు చేసుకుంటున్న భూములకు తహశీల్దార్ నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. దీని వల్ల సుమారు 60 మంది రైతుల కుటుంబాలు వీధిను పడనున్నాయని వాపోయారు. దీనిపై విచారించి వారికి పట్టాలు ఇప్పించాలని కోరారు. స్పందించిన కలెక్టర్ అతి త్వరలో ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.

మిస్ ఆంధ్రాకు సన్మానం



హేమలతను సన్మానిస్తున్న ఎన్ఆర్ఐ

ప్రజాశక్తి - కడప అర్బన్ : మిస్ ఆంధ్ర పోటీలలో సత్తా చాటిన డాక్టర్ హేమలతను తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్. రహమతుల్లా, మాసాపేట శంకర్ అభినందించారు. సోమవారం మార్కెట్ యార్డ్ సమీపంలో ఉన్న ఎన్ఆర్ఐ కార్యాలయంలో ఆమెను మెమెంటో, శాలువా, పూలదండతో సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాటాడుతూ ఇటీవల విజయవాడలో నిర్వహించిన మిస్ ఆంధ్ర పోటీలలో మాసాపేటకు చెందిన డాక్టర్ హేమలత సత్తా చాటారని పేర్కొన్నారు. ప్రముఖ సినీ దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల నేతృతంలో జరిగిన మిస్ ఆంధ్ర పోటీల్లో డాక్టర్ హేమలత బ్యూటిఫుల్ ఐస్ ఇన్ ఆంధ్రప్రదేశ్ టైటిల్ గెలవడం చాలా సంతోషించదగ్గ విషయమని తెలిపారు. కడప అంటేనే అదోరకంగా చూసేవారికి హేమలత లాంటి ఆణిముత్యాలే ఆదర్శమని చెప్పారు. కార్యక్రమంలో మసాపేట శివ, శంకర్, రాఘవ, శేఖర్, విశ్వనాథ్, అనిల్ పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి - కడప అర్బన్ : కడప రిమ్స్ జిజిహెచ్ లో పని చేస్తున్న శానిటేషన్ కార్మికులకు డిక్లరేషన్ ఇస్తేనే వేతనాలు ఇస్తాం, లేకుంటే ఇవ్వమని ఇబ్బందులకు గురి చేస్తున్న పద్మావతి హాస్పిటల్ మేనేజ్మెంట్ సర్వీస్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్‌కు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటసుబ్బయ్య, చంద్రారెడ్డి, ఆప్కాస్ జిల్లా అధ్యక్షులు పవన్, ఉదయ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ రిమ్స్ ఏర్పడినప్పటి నుంచి శానిటేషన్ కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. మూడు, నాలుగు సంవత్సరాలకు మారే కాంట్రాక్టర్ వర్కర్ల మీద పెత్తనం చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. రాయలసీమ వ్యాప్తంగా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు సక్రమంగా చెల్లించడం లేదని తెలిపారు. రూ.18,600 గాను రూ.13,960 వేతనం ఇవ్వాలని అన్నారు. డిక్లరేషన్ పేరుతో వేతనాలు ఇస్తాం లేకుంటే ఇవ్వమని చెప్పడం సరైంది కాదని చెప్పారు. మాట్లాడితే సిఎం నా క్లాస్ మెంట్ అని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కార్మికులను ఇబ్బందులు పెడుతున్న పద్మావతి హాస్పిటల్ మేనేజ్మెంట్ సర్వీసు యాజమాన్యం పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

కార్మికులకు ప్రత్యేక పిఆర్‌సి ఇవ్వాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కార్మికులకు ప్రత్యేక పిఆర్‌సి ఇవ్వాలని ఒఅండ్ఎం విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాలరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్. రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం కడప డివిజన్ కార్యాలయంలోని విద్యుత్ రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ శాఖలో ఒఅండ్ఎం కార్మికుల సమస్యలు దీర్ఘకాలికంగా పరిష్కారం కావడం లేదన్నారు. కార్మికులతో 24 గంటలు పనిచేయిం చుకుంటూ అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారన్నారు. 15వేల సర్వీసులు ఉన్నచోట కూడా ఒకరిద్దరు సిబ్బందితో పనిచేయించడం దారుణమన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న జెఎల్ఎం, ఇతర పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం ఒఅండ్ఎం విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ఎఫ్‌డిఐని వంద శాతానికి పెంచడం సరికాదు

ప్రజాశక్తి -కడప అర్బన్ : ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డిఐ) పరిమితిని వంద శాతానికి పెంచాలని కేంద్ర కేబినెట్ డిసెంబర్ 12న ఆమోదించడం అర్థరహితమని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ అధ్యక్షులు అవధానం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎ.రఘునాథరెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. 1999లో ఐఆర్‌డిఎ చట్టం అమల్లోకి వచ్చాక ఇన్సూరెన్స్ రంగంలో ప్రయివేట్ కంపెనీలు విదేశీ భాగస్వామ్యంతో నడుస్తున్నాయని తెలిపారు. వీటికి ఎప్పుడూ మూలధనం సమస్య కాలేదన్నారు. విదేశీ పెట్టుబడులకు 74శాతం వరకు అవకాశం ఉన్నా, అది ఇప్పటికీ 32 శాతం మించలేదని చెప్పారు. పేదవర్గాలకు బీమా అందదని, విదేశీ డబ్బు దేశీయ పొదుపుకు ప్రత్యామ్నాయం కాదని చెప్పారు. కేంద్రం కార్పొరేట్ అనుకూల ధోరణి పక్కన పెట్టి, ప్రయోజనకరమైన విధానాలు ఆలోచించాలన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పి.వి.కృష్ణారెడ్డి

ప్రజాశక్తి - బద్వేలు : రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ 79వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో బద్వేలు ప్రాంతానికి చెందిన పి.వి. కృష్ణారెడ్డిని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా తనపై విశ్వాసం ఉంచి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఎన్నిక సందర్భంగా ఆయన సొంత మండలమైన గోపవరంలో ఉపాధ్యాయులందరూ పి.వి. కృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించారు.

హైవే రోడ్డులో గుంతలను పూడ్చాలి

ప్రజాశక్తి- కడప అర్బన్ : నగరంలోని రాజంపేట బైపాస్ రోడ్డు వైఎస్ఆర్ సర్కిల్ వద్ద ఉన్న వైఎస్ఆర్ మెమోరియల్ పార్క్, నేషనల్ హైవే రోడ్ గుంతలను మార్నింగ్ విజిట్‌లో భాగంగా సోమవారం నగర మేయర్ పాకా సురేష్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి పరిశీలించారు. కడప నగరపాలక సంస్థ, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పనులను తనిఖీ చేశారు. వైయస్సార్ మెమోరియల్ పార్క్‌లో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పైకి ఎక్కు స్టెప్స్ కు సపోర్ట్ దెబ్బ తినందున వెంటనే రిపేరు చేయాలని ఆదేశించారు. పార్క్ సుందరీకరణ పనులను కడప నగరపాలక సంస్థ అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ధనలక్ష్మి కి, హార్టికల్చర్ ఎఇ శ్రీకాంత్, ఎఇ ప్రశాంత్ కు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైసిపి కార్పొరేటర్ బాలస్వామి రెడ్డి , రెడ్డయ్య, 4వ డివిజన్ ఇన్‌ఛార్జి ఆర్.వి.రమణ, ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు వినోద్, 2వ డివిజన్ ఇన్‌ఛార్జి సుబ్బారెడ్డి, 3వ డివిజన్ ఇన్‌ఛార్జి, నజీర్ , బుజ్జి , నాయకులు బహుజన నగర్ వెంకటేష్,శ్రీ రాములు, చందు, మౌలా, షాజహాన్ పాల్గొన్నారు.

అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సభా భవన్ సమావేశ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అదితి సింగ్‌తో పాటు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కలెక్టర్, విద్యుత్ ఎస్ఇ

విద్యుత్ పొదుపు అందరి బాధ్యత

ప్రజాశక్తి - కడప

ఇంధన పొదుపుతో మంచి భవిష్యత్తు ఉంటుందని, విద్యుత్ పొదుపు అందరి బాధ్యత అని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం జిల్లా సచివాలయంలోని సభా భవన్‌లో ఈనెల 14 నుంచి 20 వరకు నిర్వహిస్తున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జెసి అదితిసింగ్‌తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంధనాన్ని పొదుపు చేయడంపై ప్రజల్లో అవగాహన కల్పించడం వారోత్సవాల ముఖ్య ఉద్దేశమన్నారు. ఇంధనాన్ని పొదుపు చేయడం ద్వారా భావి తరాలకు మంచి భవిష్యత్తును ఇవ్వొచ్చని తెలిపారు. ఇంధన భద్రత, ఇంధన పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత అని అవసరమైన సమయంలోను విద్యుత్‌ను ఉపయోగించుకోవడం ద్వారా విద్యుత్ ఆదా అవుతుందన్నారు. భవిష్యత్ భావితరాల వారికి వెలుగులు అందించడం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో విద్యుత్ పొదుపు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్ఇ ఎస్. రమణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - కడప అర్బన్ : నగరంలోని ఎన్‌జిఓ కాలనీలో ఉన్న భవిత సెంటర్‌లో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మానసిక వికలాంగ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. సోమవారం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప మండల విద్యాధికారి రఫీక్ అహ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజూ పాఠశాలలకు పిల్లలను పంపించాలని పేర్కొన్నారు. వారి పురోభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. విద్యార్థులు విద్యతోపాటు ఆటలు, పాటలు ప్రత్యేక ఉపాధ్యాయులు నేర్పిస్తారని తెలిపారు. తిరుపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు సేవ చేయడం అదృష్టమన్నారు. కార్యక్రమంలో చింతల రాయుడు, వెంకటరత్నమ్మ, హేమలత, సిద్ధారెడ్డి, విజయమ్మ, ఫిజియోథెరపిస్ట్ మధు పాల్గొన్నారు.

సుందరయ్య కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి - బద్వేలు : సుందరయ్య కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కమిషనర్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు, ముడియం చిన్ని మాట్లాడుతూ బద్వేలు మున్సిపాలిటీ 18వ వార్డు సుందరయ్య కాలనీ పట్టణ శివారు ప్రాంతంగా ఉన్నా అక్కడ నివసిస్తున్న వారందరూ బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేదలని పేర్కొన్నారు. ఈమధ్య వరుసగా కురిసిన ఆకాల వర్షాలతో సుందరయ్య కాలనీలో చాలా వీధి దీపాలు మరమ్మతులకు గురయ్యాయని తెలిపారు. వర్షాలకు మట్టి రోడ్లు కోతకు గురై గుంతలు ఏర్పడ్డాయని, వీధుల ఇరువైపులా కంప చెట్లు, పిచ్చి మొక్కలు దట్టంగా మొలచి పాదచారులకు ఇబ్బందికరంగా ఉందని చెప్పారు. వీధి దీపాలు వెలగకపోవడం వల్ల విష సర్పాలు తిరుగుతుండటంతో రాత్రివేళలో కాలనీవాసులు, చిన్నపిల్లలు వీధులలో సంచరించాలంటే భయాందోళనకు గురవుతున్నారని చెప్పారు. స్పందించిన కమిషనర్ సుందరయ్య కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత విభాగధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ షరీఫ్, సుందరయ్య కాలనీ శాఖ కార్యదర్శి సగిలి రాయప్ప,సభ్యులు దస్తగిరి, పత్తూరు యువరాజ్,చాపల్లి సుధాకర్,రాజు, షేక్ ఆదిల్ బాషా పాల్గొన్నారు.

ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులుగా ఇలియాస్ బాషా

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఎస్‌టియు రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులుగా ఇలియాస్ బాషను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగరంలోని జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో ఎస్‌టియు 79వ రాష్ట్ర వార్షిక కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగరపాలక ఉర్దూ మెయిన్ పాఠశాల లో పనిచేస్తున్న ఎస్.ఎం.డి. ఇలియాస్ బాష ను రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

జిల్లా కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-చెన్నూరు : మైదుకూరులో ఈనెల 21న నిర్వహించే జిల్లా కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు తెలిపారు. సోమవారం సాయంత్రం చెన్నూరు మండల విద్యా వనరుల కేంద్రంలో కౌన్సిల్ సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అయినా సమస్యల పరిష్కారంలో సాచివేత ధోరణి ప్రదర్శిస్తుందని తెలిపారు. బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను దూరం చేయాలని, పిఆర్‌సి, డిఎ బకాయిలు చెల్లించాలని, 30 శాతం మధ్యంతర భృతిని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్లతో పాటు సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కౌన్సిల్‌లో తగు కార్యాచరణ తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగిరెడ్డి, సహాధ్యక్షులు పార్థసారథి, నాయకులు శివప్రసాద్, జయరాజు, ఏల్లేశ్వరావు, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. **కాశినాయన :** మైదుకూరులో నిర్వహించే యుటిఎఫ్ 45వ జిల్లా కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం నర్సాపురంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని చిన్న చూపు చూస్తున్నాయని ఆరోపించారు. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసే సాకుతో ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా ప్రయివేటీకరిస్తూ, ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తోందని పేర్కొన్నారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ సంపన్న వర్గాలకే విద్య అందుబాటులో ఉండేలా చేస్తున్నారన్నారు.సమావేశంలో యుటిఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి కె.జోజయ్య, కాశినాయన మండల అధ్యక్షులు బి.భాస్కర్ రెడ్డి, మండల నాయకులు హనుమేష్, బాలయ్య, మున్వర్‌బాషా, హుస్సేన్ పీరా పాల్గొన్నారు.

పాస్టర్ మహేష్ సేవలు అభినందనీయం : సిఐ

ప్రజాశక్తి - కడప : న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్‌ను సోమవారం నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రహ్మణ్యం సంస్థ కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పాస్టర్ సమాజ సేవతో నిరుపేదలకు అండగా నిలిచారన్నారు. వారు చేస్తున్న ఈ సేవలు పోలీసు యంత్రాంగానికి కూడా ప్రజలతో మరింత స్నేహపూర్వకంగా మెలగడానికి స్ఫూర్తిని ఇస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిస్టర్ శాంతమ్మ, సొసైటీ పెద్దలు పాల్గొన్నారు.

వరిలో అధిక దిగుబడినిచ్చే రకం ఎన్ఎల్ఆర్

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె : వరిలో అధిక దిగుబడి నిచ్చే రకం ఎన్ఎల్ఆర్ 40054(నెల్లూరు సుగందాలు) అని కెవికె సమన్వయకర్త అంకయ్య కుమార్ పేర్కొన్నారు. సోమవారం కె.వి.కె ఊటుకూరు ద్వారా క్షేత్ర ప్రదర్శనలో భాగంగా ఖాజీపేట మండలంలోని చెముళ్లపల్లి గ్రామంలోని వై. బ్రహ్మయ్యకు చెందిన పొలంలో క్షేత్ర పర్యటన చేశారు. ఈ సందర్భంగా అంకయ్య కుమార్ మాట్లాడుతూ ఎన్ఎల్ఆర్ 40054 అనే వరి రకం అగ్గి తెగులు, దోమ మరియు ఉల్లి కోడు తెగుళ్లను తట్టుకొనే, అన్ని కాలాలకు అనువైన బాస్మతి వాసన కలిగిన సన్నగింజ రకమని చెప్పారు. పంట వేసిన 120- 130 రోజులలో చేతికి వస్తుందని చెప్పారు. కార్యక్రమంలో కె.వి.కె శాస్త్రవేత్తలు శిల్పకళ, మానస, మండల వ్యవసాయ అధికారి నాగర్చన, చరణ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

నగరంలో వైసిపి ర్యాలీ

ప్రజాశక్తి - కడప : వైసిపికే ప్రజల మద్దతు ఉందని ఆ పార్టీ కడప జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, నగర మేయర్ పాకా సురేష్ అన్నారు. మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పూర్తిచేసుకున్న సందర్భంగా వైసిపి కార్యాలయం నుంచి కేంద్ర కార్యాలయానికి పత్రాలను చేరవేసే కార్యక్రమంలో కడప నగరంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా పార్టీ కార్యాలయం నుంచి హెడ్ పోస్ట్ ఆఫీస్ వరకు ర్యాలీ సాగింది. జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాద్‌రెడ్డి జెండా ఊపి కోటి సంతకాల సేకరణ పుస్తకాలు తాడేపల్లి కేంద్రకార్యాలయానికి తరలించారు. తొలుత హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద డాక్టర్ వైఎస్ఆర్‌కు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. నియోజకవర్గాల్లో పూర్తి అయిన సంతకాల సేకరణ పత్రాలను ప్రత్యేక వాహనాల్లో విజయవాడ తాడేపల్లికు తరలించారు.

బిదినంచర్ల సచివాలయ రికార్డులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ శ్రీనివాసులరెడ్డి

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని ఎంపిడిఒ శ్రీనివాసులరెడ్డి సూచించారు. మండలంలోని బిదినంచర్ల సచివాలయాన్ని సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ అర్హులకే ప్రభుత్వ పథకాలు అందించాలన్నారు. పంచాయతీ పరిధిలో పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ శివచంద్ర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'పల్స్ పోలియో'ను విజయవంతం చేద్దాం

ప్రజాశక్తి - వేముల

ఈనెల 21న జరిగే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని డాక్టర్ అఫ్రీన్ పిలుపునిచ్చారు. వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం పల్స్ పోలియో వాక్సినేటర్స్ శిక్షణా కార్యక్రమాన్ని డాక్టర్ అఫ్రీన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆరోగ్య, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలకూ పోలియో వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పించారు. సమావేశంలో డాక్టర్ ఆఫ్రిన్ మాట్లాడుతూ ఈనెల 21న అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకుని అయిదేళ్ల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలన్నారు. వందశాతం విజయవంతం చేయాలని కోరారు. మండల వ్యాప్తంగా 32 పల్స్ పోలియో సెంటర్లు, ఒక మొబైల్ బూత్ ఏర్పాటు చేశారన్నారు. 21న అందుబాటులోలేని పిల్లలకు 22, 23 తేదీల్లో ఇంటింటి సర్వేలో పోలియో చుక్కల వేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ అరుణకుమారి, సూపర్వైజర్ విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ అఫ్రీన్

అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు

ప్రజాశక్తి - ఖాజీపేట

ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు అందించిన సేవలు మరువలేనివని, ఆయన జీవితం ఆదర్శనీయమని పలువురు వక్తలు కొనియాడారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక బస్టాండు కూడలిలో ప్రజా సంఘాల నాయకులు, ఆర్యవైశ్య ప్రతినిధులు, పలువురు రాజకీయ పార్టీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సందుల నాగశివారెడ్డి, లక్కు పుల్లారెడ్డి, నాగపట్నం రామసుబ్బయ్య నాయుడు, పత్తూరు ఉపసర్పంచ్ ముత్తూరు రమణ, శ్రీనివాసపురం కృష్ణ యాదవ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు మీ సేవ సుబ్రహ్మణ్యం, తిమ్మయ్య, పాల్గొన్నారు.

వేంపల్లె : తెలుగు భాష మాట్లాడే వారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు అమరజీవి, త్యాగశీలి అని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. వేంపల్లె మండల శాఖ అధ్యక్షులు బీగాల రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు నర్రెడ్డి అలివేలమ్మ, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేశ, అమర్నాథ్‌రెడ్డి, ఓబుల్ రెడ్డి, బద్రీనాథ్, చిన్నకోట్ల నాగరాజు, బుల్లెట్ రాజా, వినయ్ పాల్గొన్నారు.

చాపాడు : శాఖా గ్రంథాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి గ్రంథాలయ అధికారి జె.శివశంకర్‌రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. పాఠకులు, విద్యార్థులు, సచివాలయ ఉద్యోగులు, వెలుగు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతి పొందిన ఉత్పత్తులనే విక్రయించాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

వ్యవసాయ శాఖ అనుమతి పొందిన ఉత్పత్తులను మాత్రమే రైతులకు విక్రయించాలని ప్రొద్దుటూరు ఎడిఎ అనిత సూచించారు. మండలంలోని ఎరువుల దుకాణాలను సోమవారం ఎడి, ఎఒ వెంకటకృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీలు చేశారు. స్టాక్ రిజిష్టర్లు, గోడౌన్లో నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ కిసాన్ అగ్రీ, మనగ్రోమోరు ఎరువుల దుకాణాల్లో స్టాక్ రిజిష్టర్లు, గోడౌన్లో నిల్వల్లో తేడాలు, అనుమతి పత్రాలు లేని ఉత్పత్తులు అమ్మకాల నిలుపుదల చేసినట్లు తెలిపారు. డిబిటి మిషన్‌లో అమ్మకాల వివరాలు, ఎరువుల బస్తాల తూకాన్ని పరిశీలించారు. అమ్మిన ప్రతి వాటికి రైతులకు నగదు బిల్లు ఇవ్వాలని సూచించారు. ఫారం ఓ లేకుండా ఎలాంటి ఎరువులు అమ్మరాదన్నారు. ప్రతిరోజు ధరల పట్టిక, స్టాక్ బోర్డ్ వివరాలను అప్డేట్ చేయాలని దుకాణ యజమానులకు సూచించారు.

రిజిస్టర్లు పరిశీలిస్తున్న ఎడిఎ అనిత, ఎఒ వెంకటకృష్ణారెడ్డి

డివిజన్ క్రికెట్ విజేత మైలవరం టీం

ప్రజాశక్తి - చాపాడు

జమ్మలమడుగు డివిజన్ క్రికెట్ విజేతగా మైలవరం మండలం టీం నిలిచింది. నాలుగు రోజులుగా మండల పరిధిలోని సిబిఐటి ఇంజినీరింగ్ కళాశాలలో డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల పోటీలను నిర్వహించారు. సోమవారం ఫైనల్ మ్యాచ్‌లో మైలవరం, దువ్వూరు మండలాల ఉపాధ్యాయులు పోటీ పడ్డారు. పెన్నానగర్ ఉర్దూ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దువ్వూరు మండలం 14.2 ఓవర్లలో 82 పరుగులు చేసి ఆల్ అవుట్ కాగా, తదుపరి మైలవరం మండలం 13.4 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 85 పరుగులు చేసి జమ్మలమడుగు డివిజన్ క్రికెట్ విజేతగా నిలిచింది. మైలవరం మండలం తరపున మురళి బౌలింగ్ చేసి 3 వికెట్లు తీయడమే కాకుండా బ్యాటింగ్‌లో 47 పరుగులు చేసి ఆల్రౌండర్ ప్రతిభ చూపి, మైలవరం మండలం విజయంలో కీలకపాత్ర వహించారు. బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమంలో సిబిఐటి కళాశాల చైర్మన్ జయచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా, జమ్మలమడుగు డివిజన్ కో-ఆర్డినేటర్ బత్తల చిట్టిబాబు, ఐడిపిఎస్ ప్రిన్సిపల్ రవీంద్ర, ఎంఈఓలు రవిశంకర్, వంశీకృష్ణ, దువ్వూరు ఎంఈఓ రమణయ్య, మైలవరం ఎంఈఓ శ్రీనివాసులు, డివిజనల్ సెక్రటరీ ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓలు, సిబిఐటి చైర్మన్

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

పజలకు కౌన్సెలింగ్ ఇస్తున్న సిఐ నరేష్‌బాబు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జమ్మలమడుగు అర్బన్ సిఐ నరేష్‌బాబు హెచ్చరించారు. ఎస్‌పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు సోమవారం తెల్లవారు జాములన మోరగుడి గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అనుమానితులు, పాత నేరస్తుల ఇళ్లల్లో తని ఖీలు నిర్వహించారు. వారికి తగు సూచనలు చేశారు. అనుమానిత ప్రాం తాల్లో వేటకొడవళ్లు, బాంబులు, నిషేధిత ఆయుధాల తనిఖీ క్షుణ్ణంగా చేశారు. వాహనాల రికార్డులను పరిశీలించారు. ఎవరూ ఎలాంటి గొడవలకు పాల్పడకుండా ఎవరి పనులు వారు చేసుకుంటూ ఆర్థికంగా ఎదిగి, పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్య కలాపాలకు సంబంధించి లేదా అనుమానితుల సమాచారాన్ని డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారమివ్వాలని సూచించారు. కార్డన్ అండ్ సర్చ్‌లో జమ్మలమడుగు ఎస్ఐలు రామకృష్ణ, హైమావతి, సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి ఓటమే ధ్యేయంగా పనిచేస్తాం

ప్రజాశక్తి - వేంపల్లె

పులివెందుల నియోజకవర్గంలో వైసిపి ఓటమే ధ్యేయంగా పనిచేస్తామని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపికి చెందిన అడ్వకేట్ ఈశ్వరరెడ్డితోపాటు ఇతర నేతలు టిడిపిలోకి చేరుతామని ఆహ్వానించడంతోనే అమ్మగారిపల్లెకు వెళ్లామని చెప్పారు. బిటెక్ రవికి షాక్, సెగ అని వైసిపి నేతలు చెప్పడం శోచనీయమన్నారు. వేంపల్లెలో ఉన్న వైసిపి నేత గతంలో అయిదు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి అమ్మగారిపల్లెలో ఒక ఏజెంట్‌ను కూడా పెట్టుకోలేని పరిస్థితి అన్నారు. అమ్మగారిపల్లెలో ఎన్ని ఓట్లు ఉన్న విషయం కూడా తెలియక పోవడం దురదృష్టకరమన్నారు. టిడిపి నేతలు ఆ గ్రామానికి వెళ్లడంతో వందల కుటుంబాల ప్రజలు బయటికి వెళ్లి పోయాయని చెప్పడం వైసిపి నేత అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. అమ్మగారిపల్లెలో ఉన్నవి 70 కుటుంబాలు మాత్రమేనని అన్నారు. బీటెక్ సారధ్యంలో 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపికి కంచుకోట అయిన అమ్మగారిపల్లెలో టిడిపి తరుపున ఏజెంట్లను పెట్టి 40 ఓట్లు సాధించామన్నారు. ప్రస్తుతం లాయర్ ఈశ్వరరెడ్డి టిడిపిలోకి రావడంతో 80 ఓట్లు సాధిస్తామని చెప్పారు. వైసిపి నేతలే అమ్మగారిపల్లె గ్రామ ప్రజలను భయపెట్టి విందు కోసం వేరే ప్రాంతానికి తరలించారని అన్నారు. ఈనెల 17న వేంపల్లెలో దిల్ మ్యాగే టిడిపి పార్టీలో చేరుతున్నారని, ర్యాలీ పెట్టామన్నారు. చేతనైతే వేంపల్లెలో కూడా ప్రజలను వేరే చోటికి పంపించి బీగాలు వేయించాలని సవాల్ విసిరారు. సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, సంటెన్న, మొండోడు గౌస్, డక్కా రమేష్, వీరభద్ర, మహమ్మద్ శ్రీనువాసులు, తక్కెల షరీఫ్పా, యాసిన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి

అబాకస్ పోటీల్లో 'శ్రీవివేకానంద' ప్రభంజనం

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

సింహాద్రిపురంలోని శ్రీవివే కానంద హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి అబాకస్ పోటీల్లో ప్రభంజనం సృష్టిం చారని ఆ పాఠశాల కరస్పాండెంట్ ఖాద రవలి పేర్కొన్నారు. ఆ మేరకు సోమవారం ఆయన పాఠ శాలలో మాట్లాడుతూ మైదుకూరులో జిల్లాస్థాయిలో జరిగిన 2025-26 విద్యా సంవత్సరానికిగాను విశ్వం ఎడ్యుటెక్ వారు నిర్వహించిన జోనల్ స్థాయి అబాకస్ పోటీల్లో తమ విద్యార్థులు అన్ని విభాగాల్లో ప్రభంజనం సృష్టించా రన్నారు. స్టార్ జూనియర్స్ లెవెల్-1 విభా గంలో జిల్లా ఫస్ట్ ర్యాంక్ యు.మోనీశ్వర్‌రెడ్డి, లెవెల్-3 విభాగంలో జిల్లా ఫస్ట్ ర్యాంక్ సి.వీర పవన్, లెవెల్-2 విభాగంలో జిల్లా ఫస్ట్ ర్యాంక్ కె.హర్షిత్ రెడ్డి, సీనియర్స్ లెవెల్-4 విభాగంలో జిల్లా ఫస్ట్ ర్యాంక్ ఏ. జితేందర్ రాయల్, మూడవ బహుమతి ఎన్.జోగేశ్వర్.. వేదిక్ మాథ్స్ వాల్యూమ్-2 విభాగంలో జిల్లా ఫస్ట్ ర్యాంక్ ఆర్.జస్మితారెడ్డి సాధించారని తెలిపారు. ఈ విద్యా ర్థులు విజ యవాడలో జరిగే రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ కె జాఫర్, హెడ్ మిస్ట్రెస్ ఎస్. షహనాజ్ బేగం, ఉపాధ్యాయులు అభినందించారు.

బాల్య వివాహాలు నేరం

ప్రజాశక్తి - వేంపల్లె

బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఐసిడిఎస్ సైకాలజిస్ట్ సునీత పేర్కొన్నారు. స్థానిక బాలికల పాఠశాలలో బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా సోమవారం విద్యార్థులకు అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ విద్యార్థినులు చదువును మధ్యలో ఆపవద్దన్నారు. తల్లిదండ్రులు బాల్య వివాహాలు చేయాలని చూస్తే ఆంగీ కరించకుండా ఆ విషయాన్ని 1098 నెంబర్‌కు ఫోన్ చేసి అధి కారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బాల్య వివాహాలపై ప్రతి విద్యార్థిని అవగాహన పెంచుకోవాలన్నారు. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల శారీరక ఇబ్బందులు తలెత్తుతాయని వివరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ డాక్టర్ స్వర్ణలత, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్.,

(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ)

రి. నెం. , ABC – CS/006/2015

H O : ABCCS Endowments Commissionerate Complex, Gollapudi, Vijayawada-521225, Phone: 0866-6650300 / 2413524

BO: ABCCS, No.5/270,Brahmin Street, YSR Kadapa – 516001, Ph.0877-222666.

ఈ ప్రకటనలోని వారి తాలుకు దిగువ ఉదహరించిన స్థిరాస్థిని సొసైటీ నందు తనఖా పెట్టి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్థి తనఖా పై, సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిష్టర్ పోస్ట్ విత్ ఏక్ నాలెడ్జ్ మెంట్ ద్వారా మా సొసైటీ కు తెలియ పరచవలసి నదిగా కోరుతున్నాము.

వ. నెం	పేరు	స్థిరాస్తి వివరములు
1	Sri Kuruvada Malathi @ Kovur Malathi Rao, GL No:11275 W/o Sri Kovur Sreekanth Rao MobileNo:8247020340/ 8331895926	The property which is an extent of 100 Sq Yds of house site along with RCC roofed ground floor residential building (Medras Terras roof) therein, in RS No. 285 ,Old Door No.28/304, New Door No.28/486, Asst No.:1014005095, Revenue Ward No:28, Rameswaram Agraharam, Proddutur Municipality,YSR Kadapa (D)-516001. Value-Rs.52.64 Lakhs.

KADAPA
12.12.2025

సం/- ఎ.జ్యోత్స్న
మేనేజర్
Mobile No-9281029470/7013443371

మైసూర్ రైలును కడప వరకు నడపాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మైసూర్ నుంచి రేణిగుంట మీదుగా వచ్చే ఎక్స్‌ప్రెస్ రైలును వారానికి ఒకసారి కడప వరకు నడపాలని కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌ను కోరారు. సోమవారం ఢిల్లీలో ఎంపీ రైల్వే మంత్రిని కలిసి లేఖ అందించారు. మచిలీ పట్నం-ధర్మవరం ఎక్స్‌ప్రెస్ ముద్దనూరులో ఆపేలా చర్యలు తీసుకోవాలని లేఖలో సూచించారు. రైల్వే అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించాలని ఎంపీ కోరారు.

రైల్వే మంత్రికి లేఖనందిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

సతీష్‌రెడ్డి, ఆయన కుమారుడ్ని కలిసిన వైసిపి యువజన నాయకులు

సతీష్‌రెడ్డిని కలిసిన యువజన నాయకులు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వైసిపి యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా సుంకర రవికుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌రెడ్డిని వేంపల్లెలోని ఆయన నివాసంలో సుంకర రవికుమార్, పులివెందుల నియోజకవర్గ బీసీ అధ్యక్షుడు చెన్నూరు కార్తీక్, ఆదిరెడ్డి, ప్రేమ్‌రెడ్డి కలిశారు. సతీష్‌రెడ్డి కుమారుడు రోషన్ నాగిరెడ్డిని కూడా వారు కలిశారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి

పార్టీ బలోపేతానికి కట్టుబడి ఉండాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

గ్రామ, వార్డు సభ్యుల ఎంపిక పార్టీ బలోపేతానికి కట్టుబడి ఉండాలని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి తెలిపారు. మైలవరం మండల పరిధిలోని తలమంచిపట్నంలో సోమవారం గ్రామ/మండల అనుబంధ, గ్రామ కమిటీల నియామక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీలో ఉన్న ప్రతి ఒక్కరూ అధినేత ఇచ్చే పిలుపునకు సన్నద్ధం కావాలన్నారు. గ్రామంలో ఇబ్బంది పడే మన కార్యకర్తలకు అండగా నిలవాలన్నారు. రానున్న కాలంలో కీలకపాత్ర పోషించే వారికి పార్టీలో ఉన్నత పదవులు లభిస్తాయన్నారు. వచ్చే స్థానిక ఎన్నికలకు సమాయత్తం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో ఎస్ఈసి మెంబెర్ పొన్నపురెడ్డి గిరిధర్‌రెడ్డి, చిన్నకొమెర్ల జగదీశ్వరరెడ్డి, మోహన్‌రెడ్డి, వద్దిరాల మహేశ్వరి, మైలవరం మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONORABLE JUNIOR CIVIL JUDGE: KAMALAPURAM
O.S.No. 29/2023

Duggireddy Kittammagari Venkata Subba Reddy S/o late Venkata Swamy Reddy. Hindu, Aged: 43 Years, Teacher Residing at D.NO 4/269 K. Sunkesula Village and Post, Khajipet Mandal, Kadapa Dist. **...Plaintiff/వాది**

Vs

1. Gangireddy Damodar Reddy S/o Nagireddy, Hindu, Aged: 69 Years, Residing at D.No.3/331-E Vempalli Road, Yerraguntla town and Mandal. Kadapa Dist.
2.Gangireddy Venkata Lakshumma W/o Gangireddy Damodar Reddy, Hindu, Aged: 59 Years, House wife, Residing at D.No.3/331-EVempalli Road, Yerraguntla town and Mandal Kadapa Dist.
3)Gangireddy Prasad Reddy S/o Nagireddy, Hindu, Aged: 30 Years, Residing at D.No.3/331 Vempalli Road, Yerraguntla town and Mandal Kadapa Dist.

...Defendant/ప్రతివాదులు

నోటీసు

పై దావాలో వాది అయిన దుగ్గిరెడ్డి కిట్టమ్మగారి వెంకట సుబ్బా రెడ్డి ప్రతివాదులైన మీ పై పెర్మనెంట్ ఇంజక్షన్ కోరుతూ మీపై దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో ప్రతివాదులు అయిన మీకు ఏమైనా అభ్యంత్రములు ఉన్న యెడల 19/12/2025 వ తేదిన, ఉదయం 10 : 30 గంటలకు, పై తెలిపిన కోర్ట్ నందు, మీరు గాని, మీ తరుపున వకీలు గాని హాజారు అయ్యి ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనంతట పరోక్షముగా, తీర్మనించబడును.

//By Order of the Court//
V. RAMA MOHAN UDAY KUMAR
Advocate, Kadapa.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT PRODDATUR
I.A.No. 1156/2024
I.A.No. 155/2024
O.S.No. 307/2017

Nagireddy Padmanabha Reddy, Aged about 60 years, son of Venkateswara Reddy, Hindu, business, residing at D.No.2/568, Balaji Nagar, Mydukur Road, Proddatur. Now residing at Flat No.201, Plot No.76, Journalist colony, Phase-3, Gachibowli, Hyderabad, Telangana. **...Petitioner/Defendant**

Vs

Ganjikunta Raghunatha Reddy (died his legal heirs)
3. Ganjikunta Nikhil Reddy, aged about 29 years, Son of late Raghunatha Reddy, Business, Proposed respondent/plaintiff residing at D.No.7/726-D, Driver Kottalu, Proddatur Town, Kadapa District. **...Respondent/Proposed Plaintiff No.3**

నోటీసు

ఈ నెంబరులోని పిటిషనరు/ప్రతివాది తర్పున రాజశ్రీ కోర్టు యందు ఎక్స్‌పార్టీ డిక్రీని రద్దు చేయకోరుచు 1455 రోజుల ఆలస్యమును మన్నించకోరుచు రాజశ్రీ కోర్టు యందు I.A.No.155/2024 గల పిటీషన్ దాఖలు చేసి ఉన్నాము. అట్టి పిటిషన్ పెండింగ్‌లో ఉన్న సమయంలో రెస్పాండెంట్/వాది గతించి ఉన్నారు. అట్టి రెస్పాండెంట్/వాది యొక్క వారసులను ఈ I.A.No.155/2024 పిటిషన్‌లో చేర్చుటలో ఆలస్యము కలిగి అబెట్‌మెంట్ ఆర్డరును రద్దు చేయకోరుచు పై నెంబరు గల పిటిషన్‌ను దాఖలు చేసియున్నాము. అట్టి పిటిషన్‌లో 3వ రెస్పాండెంట్ అయిన మీకు 30.12.2025 నాడు వాయిదా ఉంటుఉన్నది. అట్టి వాయిదా తేది నాడు ఉదయం గం॥ 10.30ని॥లకు రాజశ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై ఏవైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెల్పుకోవలసినది. లేనంతట నీ పరోక్షమందు తీర్మాణించబడును.

వాయిదా తేది : 30.12.2025
//By Order of the Court//
పి. చంద్రశేఖర్
అద్వకేట్, ప్రొద్దుటూరు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT PRODDATUR
I.A.No. 1155/2024
I.A.No. 155/2024
O.S.No. 307/2017

Nagireddy Padmanabha Reddy, Aged about 60 years, son of Venkateswara Reddy, Hindu, business, residing at D.No.2/568, Balaji Nagar, Mydukur Road, Proddatur. Now residing at Flat No.201, Plot No.76, Journalist colony, Phase-3, Gachibowli, Hyderabad, Telangana. **...Petitioner/Defendant**

Vs

Ganjikunta Raghunatha Reddy (died his legal heirs)
3. Ganjikunta Nikhil Reddy, aged about 29 years, Son of late Raghunatha Reddy, Business, Proposed respondent/plaintiff residing at D.No.7/726-D, Driver Kottalu, Proddatur Town, Kadapa District. **...Respondent/Proposed Plaintiff No.3**

నోటీసు

ఈ నెంబరులోని పిటిషనరు/ప్రతివాది తర్పున రాజశ్రీ కోర్టు యందు ఎక్స్‌పార్టీ డిక్రీని రద్దు చేయకోరుచు 1455 రోజుల ఆలస్యమును మన్నించకోరుచు రాజశ్రీ కోర్టు యందు I.A.No.155/2024 గల పిటీషన్ దాఖలు చేసి ఉన్నాము. అట్టి పిటిషన్ పెండింగ్‌లో ఉన్న సమయంలో రెస్పాండెంట్/వాది గతించి ఉన్నారు. అట్టి రెస్పాండెంట్/వాది యొక్క వారసులను ఈ I.A.No.155/2024 పిటిషన్‌లో చేర్చుటలో ఆలస్యము కలిగి అబెట్‌మెంట్ ఆర్డరును రద్దు చేయకోరుచు పై నెంబరు గల పిటిషన్‌ను దాఖలు చేసియున్నాము. అట్టి పిటిషన్‌లో 3వ రెస్పాండెంట్ అయిన మీకు 30.12.2025 నాడు వాయిదా ఉంటుఉన్నది. అట్టి వాయిదా తేది నాడు ఉదయం గం॥ 10.30ని॥లకు రాజశ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై ఏవైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెల్పుకోవలసినది. లేనంతట నీ పరోక్షమందు తీర్మాణించబడును.

వాయిదా తేది : 30.12.2025
//By Order of the Court//
పి. చంద్రశేఖర్
అద్వకేట్, ప్రొద్దుటూరు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT PRODDATUR
I.A.No. 1154/2024
I.A.No. 156/2024
O.S.No. 307/2017

Nagireddy Padmanabha Reddy, Aged about 60 years, son of Venkateswara Reddy, Hindu, business, residing at D.No.2/568, Balaji Nagar, Mydukur Road, Proddatur. Now residing at Flat No.201, Plot No.76, Journalist colony, Phase-3, Gachibowli, Hyderabad, Telangana. **...Petitioner/Defendant**

Vs

Ganjikunta Raghunatha Reddy (died his legal heirs)
3. Ganjikunta Nikhil Reddy, aged about 29 years, Son of late Raghunatha Reddy, Business, Proposed respondent/plaintiff residing at D.No.7/726-D, Driver Kottalu, Proddatur Town, Kadapa District. **...Respondent/Proposed Plaintiff No.3**

నోటీసు

ఈ నెంబరులోని పిటిషనరు/ప్రతివాది తర్పున రాజశ్రీ కోర్టు యందు డిక్రీని సెట్‌ఎ సైడ్ చేయమని కోరుచు, I.A.No.156/2024 పిటీషన్ దాఖలు చేసి ఉన్నాము. అట్టి పిటిషన్ పెండింగ్‌లో ఉన్న సమయంలో రెస్పాండెంట్/ వాది గతించి ఉన్నారు. అట్టి రెస్పాండెంట్/వాది యొక్క వారసులను 312 రోజుల ఆలస్యము తోటి రాజశ్రీ కోర్టు యందు పై నెంబరు గల పిటిషన్ ద్వారా దాఖలు చేసియున్నారు. అట్టి పిటిషన్‌లో 3వ రెస్పాండెంట్ అయిన మీకు 30.12.2025 నాడు వాయిదా ఉంటుఉన్నది. అట్టి వాయిదా తేది నాడు ఉదయం గం॥ 10.30ని॥లకు రాజశ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై ఏవైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెల్పుకోవలసినది. లేనంతట నీ పరోక్షమందు తీర్మాణించబడును.

వాయిదా తేది:30.12.2025
//By Order of the Court//
పి. చంద్రశేఖర్
అద్వకేట్, ప్రొద్దుటూరు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT PRODDATUR
I.A.No. 1157/2024
I.A.No. 156/2024
O.S.No. 307/2017

Nagireddy Padmanabha Reddy, Aged about 60 years, son of Venkateswara Reddy, Hindu, business, residing at D.No.2/568, Balaji Nagar, Mydukur Road, Proddatur. Now residing at Flat No.201, Plot No.76, Journalist colony, Phase-3, Gachibowli, Hyderabad, Telangana. **...Petitioner/Defendant**

Vs

Ganjikunta Raghunatha Reddy (died his legal heirs)
3. Ganjikunta Nikhil Reddy, aged about 29 years, Son of late Raghunatha Reddy, Business, Proposed respondent/plaintiff residing at D.No.7/726-D, Driver Kottalu, Proddatur Town, Kadapa District. **...Respondent/Proposed Plaintiff No.3**

నోటీసు

ఈ నెంబరులోని పిటిషనరు/ప్రతివాది తర్పున రాజశ్రీ కోర్టు యందు డిక్రీని సెట్‌ఎ సైడ్ చేయమని కోరుచు, I.A.No.156/2024 పిటీషన్ దాఖలు చేసి ఉన్నాము. అట్టి పిటిషన్ పెండింగ్‌లో ఉన్న సమయంలో రెస్పాండెంట్/ వాది గతించి ఉన్నారు. అట్టి రెస్పాండెంట్/వాది యొక్క వారసులను 312 రోజుల ఆలస్యము తోటి రాజశ్రీ కోర్టు యందు పై నెంబరు గల పిటిషన్ ద్వారా దాఖలు చేసియున్నారు. అట్టి పిటిషన్‌లో 3వ రెస్పాండెంట్ అయిన మీకు 30.12.2025 నాడు వాయిదా ఉంటుఉన్నది. అట్టి వాయిదా తేది నాడు ఉదయం గం॥ 10.30ని॥లకు రాజశ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై ఏవైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెల్పుకోవలసినది. లేనంతట నీ పరోక్షమందు తీర్మాణించబడును.

వాయిదా తేది:30.12.2025
//By Order of the Court//
పి. చంద్రశేఖర్
అద్వకేట్, ప్రొద్దుటూరు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT PRODDATUR
I.A.No. 1153/2024
I.A.No. 155/2024
O.S.No. 307/2017

Nagireddy Padmanabha Reddy, Aged about 60 years, son of Venkateswara Reddy, Hindu, business, residing at D.No.2/568, Balaji Nagar, Mydukur Road, Proddatur. Now residing at Flat No.201, Plot No.76, Journalist colony, Phase-3, Gachibowli, Hyderabad, Telangana. **...Petitioner/Defendant**

Vs

Ganjikunta Raghunatha Reddy (died his legal heirs)
3. Ganjikunta Nikhil Reddy, aged about 29 years, Son of late Raghunatha Reddy, Business, Proposed respondent/plaintiff residing at D.No.7/726-D, Driver Kottalu, Proddatur Town, Kadapa District. **...Respondent/Proposed Plaintiff No.3**

నోటీసు

ఈ నెంబరులోని పిటిషనరు/ప్రతివాది తర్పున రాజశ్రీ కోర్టు యందు ఎక్స్‌పార్టీ డిక్రీని రద్దు చేయకోరుచు 1455 రోజుల ఆలస్యమును మన్నించకోరుచు రాజశ్రీ కోర్టు యందు I.A.No.155/2024 గల పిటీషన్ దాఖలు చేసి ఉన్నాము. అట్టి పిటిషన్ పెండింగ్‌లో ఉన్న సమయంలో రెస్పాండెంట్/వాది గతించి ఉన్నారు. అట్టి రెస్పాండెంట్/వాది యొక్క వారసులను ఈ I.A.No.155/2024 పిటిషన్‌లో చేర్చుటలో ఆలస్యము కలిగి అబెట్‌మెంట్ ఆర్డరును రద్దు చేయకోరుచు పై నెంబరు గల పిటిషన్‌ను దాఖలు చేసియున్నాము. అట్టి పిటిషన్‌లో 3వ రెస్పాండెంట్ అయిన మీకు 30.12.2025 నాడు వాయిదా ఉంటుఉన్నది. అట్టి వాయిదా తేది నాడు ఉదయం గం॥ 10.30ని॥లకు రాజశ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై ఏవైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెల్పుకోవలసినది. లేనంతట నీ పరోక్షమందు తీర్మాణించబడును.

వాయిదా తేది:30.12.2025
//By Order of the Court//
పి. చంద్రశేఖర్
అద్వకేట్, ప్రొద్దుటూరు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT PRODDATUR
I.A.No. 1158/2024
I.A.No. 156/2024
O.S.No. 307/2017

Nagireddy Padmanabha Reddy, Aged about 60 years, son of Venkateswara Reddy, Hindu, business, residing at D.No.2/568, Balaji Nagar, Mydukur Road, Proddatur. Now residing at Flat No.201, Plot No.76, Journalist colony, Phase-3, Gachibowli, Hyderabad, Telangana. **...Petitioner/Defendant**

Vs

Ganjikunta Raghunatha Reddy (died his legal heirs)
3. Ganjikunta Nikhil Reddy, aged about 29 years, Son of late Raghunatha Reddy, Business, Proposed respondent/plaintiff residing at D.No.7/726-D, Driver Kottalu, Proddatur Town, Kadapa District. **...Respondent/Proposed Plaintiff No.3**

నోటీసు

ఈ నెంబరులోని పిటిషనరు/ప్రతివాది తర్పున రాజశ్రీ కోర్టు యందు డిక్రీని సెట్‌ఎ సైడ్ చేయమని కోరుచు, I.A.No.156/2024 పిటీషన్ దాఖలు చేసి ఉన్నాము. అట్టి పిటిషన్ పెండింగ్‌లో ఉన్న సమయంలో రెస్పాండెంట్/ వాది గతించి ఉన్నారు. అట్టి రెస్పాండెంట్/వాది యొక్క వారసులను 312 రోజుల ఆలస్యము తోటి రాజశ్రీ కోర్టు యందు పై నెంబరు గల పిటిషన్ ద్వారా దాఖలు చేసియున్నారు. అట్టి పిటిషన్‌లో 3వ రెస్పాండెంట్ అయిన మీకు 30.12.2025 నాడు వాయిదా ఉంటుఉన్నది. అట్టి వాయిదా తేది నాడు ఉదయం గం॥ 10.30ని॥లకు రాజశ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై ఏవైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెల్పుకోవలసినది. లేనంతట నీ పరోక్షమందు తీర్మాణించబడును.

వాయిదా తేది:30.12.2025
//By Order of the Court//
పి. చంద్రశేఖర్
అద్వకేట్, ప్రొద్దుటూరు.